
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల

జిల్లా వార్తలు

5★★★

శుక్రవారం 18 జూలై 2025



జిల్లా పరిషత్ కార్యాలయం

ముందుగా 'పరిషత్' ఎన్నికలేనా..?

- జిల్లాలో 12 జడ్పీటీసీ, 123 ఎంపీటీసీ, 12 ఎంపీపీ స్థానాలు
- పరిషత్ ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు
- ఓటరు జాబితాలు సిద్ధం.. మరోసారి పరిశీలన
- జిల్లాలో పరిషత్ ఓటర్లు 3.53 లక్షలు

జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఓటర్లు..

మండలం	పురుషులు	మహిళలు	మొత్తం
బోయినపల్లి	15,001	16,019	31,020
చందుర్తి	13,444	14,651	28,095
ఇల్లంతకుంట	19,775	20,977	40,752
గంభీరావుపేట	17,889	19,061	36,951(జెండర్ 1)
కోనరావుపేట	17,174	18,057	35,231
ముస్తాబాద్	18,833	19,984	38,817
రుద్రంగి	6,435	7,176	13,614(జెండర్ 3)
తంగళ్లపల్లి	18,809	19,891	38,700
వీర్నపల్లి	5,911	6,063	11,974
వేములవాడ అర్బన్	9,099	9,623	18,738(జెండర్ 16)
వేములవాడ రూరల్	9,119	9,918	19,017
ఎల్లారెడ్డిపేట	19,705	21,182	40,887
మొత్తం	1,71,174	1,82,602	3,53,796(జెండర్ 20)

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

పల్లె పోరుకు ప్రభుత్వం సన్నాహాలు వేగవంతం చేసింది. ఇప్పటికే 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు సిద్ధమైంది. ఆర్డినెన్స్ రావడంతోనే స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. ఈక్రమంలోనే ముందుగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్థానాల లెక్కలను తేల్చింది. స్థానాలను ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. రిజర్వేషన్లు ఖరారుతోనే ముందుగా పరిషత్ ఎన్నికలు నిర్వహించే సంకేతాలు కనిపిస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు పెరిగాయి. రాజన్న సిరిసిల్లజిల్లాలో గత ఎన్నికల స్థానాలు యథావిధిగా ఉన్నాయి. ఒకవైపు గ్రామపంచాయతీ ఎన్నికలు, పరిషత్ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమ య్యారు. ఇందులో పరిషత్ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతుండడంతో ముందుగానే పరిషత్ ఎన్నికలు జరుగుతాయని భావిస్తున్నారు.

మారనున్న రిజర్వేషన్లు..

స్థానికసంస్థల ఎన్నికల్లో జడీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ప్రకటించిన ప్రభుత్వం రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌పై గవర్నర్ సంతకం చేయడంతోనే రిజర్వేషన్ల ప్రక్రియ మొదలు కానుంది. 2019 రిజర్వేషన్లతో పోల్చుకుంటే ఈసారి భారీ మార్పులు కానున్నాయి. 42శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలుచేయాల్సి ఉండడంతో ఆశావహుల్లో కొందరి ఆశలకు రిజర్వేషన్లు బ్రేక్ వేసే అవకాశం ఉంది. రిజర్వేషన్లకు సంబంధించి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌లకు రాష్ట్ర యూనిట్‌గా, ఎంపీపీ పదవులకు జిల్లా యూనిట్‌గా, ఎంపీటీసీ, సర్పంచ్‌లకు మండల యూనిట్‌గా, వార్డు సభ్యులకు గ్రామం యూనిట్‌గా రిజర్వేషన్లను కలెక్టర్, ఆర్డీవోలు సమక్షంలో జరుగుతుంది. 2019 ఎన్నికల్లో 12 జడ్పీ టీసీ స్థానాల్లో ఒకటి ఎస్టీ మహిళ, ఒకటి ఎస్సీ మహిళ, రెండు ఎస్సీ జనరల్, ఒకటి బీసీ మహిళ, ఒకటి బీసీ జనరల్, మూడు జనరల్ మహిళ, మరో మూడు జనరల్‌లకు కేటాయించారు. రిజర్వేషన్ల ప్రకారం ఆరు మహిళలకు, ఆరు జనరల్‌గా ఉన్నాయి. 123 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 68మహిళలకు, 58 జనరల్‌కు కేటాయించారు. ఇందులో ఎస్టీలకు ఆరు కేటాయించగా 5మహిళలకు, ఒకటి జనరల్‌గా ఉంది. 28ఎస్సీలకు కేటాయించగా17 మహిళలకు, 11 జనరల్, 25 బీసీలకు కేటాయించగా 14 మహిళలకు, 11జనరల్ స్థానాలుగా ఉన్నాయి. 64జనరల్ స్థానాలు ఉండగా 29 మహిళలకు, 25 జనరల్‌గా కేటాయించారు. ఈసారి రిజర్వేషన్లు మార్పు ఎలా ఉంటుందనే చర్చ కొనసాగుతోంది. జిల్లాలో 12...

మిగతా 8లో

సాగునీటిని విడుదల చేయాలని రైతుల రాస్తారోకో

- సంఘీభావం ప్రకటించిన బీఆర్ఎస్ నాయకులు



ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేస్తున్న పోలీసులు

6

వేలాడుతున్న తీగలు.. భయాందోళనలో రైతులు

- పంట పొలాల్లో చేతికందే ఎత్తులో విద్యుత్ వైర్లు..



రాచర్లగొల్లపల్లి శివారులో వేలాడుతున్న కరెంటు తీగలు

8

రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు

ఎల్లారెడ్డిపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపడుతున్నామని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్,ఆర్‌అండ్‌బీ డీఈ శాంతయ్యలు అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్న నేపథ్యంలో నివారణ చర్యల్లో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్, హరిదాస్‌నగర్, పదిర, రాగట్లపల్లి, రాచర్లగొల్లపల్లి, రాచర్లతిమ్మాపూర్ గ్రామాల కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిపై మూలమలుపులు, పలు ప్రదేశాలను అధికారులు, నాయకులతో కలిసి గురువారం వారు పరిశీలించారు. వెంకటాపూర్ నుంచి రాచర్లతిమ్మాపూర్ వరకు ఆరు అతి ప్రమాదకర ప్రాంతాలను గుర్తించామని పేర్కొ న్నారు. ఆ ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను రూపొందించి కలెక్టర్‌కు నివేదిస్తామని చెప్పారు. ఎస్ఐ రాహుల్‌రెడ్డి, ఆర్టీఏ సభ్యుడు శ్రీనాథ్, నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, గౌస్ తదితరులు ఉన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధితోనే దేశ ప్రగతి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మహిళలకు చెక్కులను అందజేస్తున్న విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగితేనే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మహిళ సమాఖ్య సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ, ఇటీవల మరణించిన మహిళా సంఘ సభ్యులకు ప్రమాద బీమా చెక్కులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోటి మంది మహిళను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతోనే ముందుకు సాగుతున్నారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వంలో మహిళ తల్లులకు పెద్దపీట వేశారన్నారు. గతంలో వైఎస్ పావలా వడ్డీకి రుణాలు మంజూరు చేశారని, ఐకేపీ రుణాలను మంజూరుచేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిస్వాలంభన దిశగా ప్రోత్సహం అందించాలని తెలిపారు. ప్రజాప్రభుత్వంలో మహిళలకు రూ.20వేల కోట్లకు పైగా కేటాయించామన్నారు. గత ప్రభుత్వ మహిళ సంఘాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలారు విద్యుత్‌ప్లాంటులు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ బంక్‌లు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వంటి అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళ పేరుమీద మంజూరు చేస్తున్నామన్నారు. 93లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. ఇందిరా మహిళ శక్తిలో భాగంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలని మైక్రోఎంటప్రైజేషన్, మహిళ శక్తి స్టిచింగ్ సెంటర్స్, ఇవెంట్ మేనేజ్‌మెంట్ యూనిట్లు, సోలర్ పవర్‌ప్లాంట్‌లు, డైరీ యూనిట్స్ వంటి వాటిని ఏర్పాటు చేయడం, వడ్డీ లేని రుణాలను మంజూరు చేశామన్నారు. నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళదామని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఆశీర్వాదాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ శేషాద్రి, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, చెలుకల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

పింఛన్ల పెంపుపై కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

ఎల్లారెడ్డిపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులు, వితంతువు, వృద్ధుల పింఛన్ల డబ్బుల పెంపుపై కాలయాపన చేస్తోందని ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి రవి ఆరోపించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈనెల 27న సిరిసిల్లలో నిర్వహించ తలపెట్టిన సభను విజయవంతం చేయడం కోసం ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలో ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలకు సంబంధించిన వికలాంగుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, వితంతవులకు పింఛను డబ్బులు పెంచే వరకు పోరాడుతామని అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు జిల్లాల వారీగా దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులతో సభను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతంచేయాలని రవి పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు లక్ష్మణ్, శోభారాణి, శరవింద్, భగవంతం, శామ్యుల్, నరేశ్‌రెడ్డి, సంజీవ్, రమేశ్, లక్ష్మణ్, తిరుపతి, బాల్‌రెడ్డి, గణేశ్, చంద్రారెడ్డి, నర్సయ్య, రాజవ్వ, నర్సవ్వ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలంటే భయపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా.. - బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు



సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

సిరిసిల్ల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ అమలు చేయలేదని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయ భవనంలో సిరిసిల్ల నియోజకవర్గంలోని ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, ముస్తాబాద్, తంగళ్లపల్లి ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలాల వారిగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏవర్గం కూడా సంతోషంగా లేరని, ఎన్నికల ముందు కాంగ్రెసోళ్లు కూడా గెలుస్తామని అనుకోలేదని, అనుకోకుండా వచ్చిన అధికారంతో వాళ్లు ఆగం అవుతున్నారని, తమను ఆగం చేస్తున్నారన్నారు. బనకచర్ల మీటింగ్ అయితే ముఖ్యమంత్రి హాజరు కారని ప్రకటించిన తరువాత కొద్దిసేపటికే ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బనకచర్లపై రేవంత్‌రెడ్డి అంగీకరించినట్లు ప్రకటించారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల దుకాణాల ముందు చెప్పులు పెట్టి క్యూలో నిల్చునే రోజులు మళ్లీ వచ్చాయన్నారు. వ్యవసాయంపై కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపారని, నారుమళ్లు వేసే సమయానికి ఎరువులు సిద్ధం ఉండేన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు మానేరు వాగులో నిండుగా నీళ్ళు ఉంటే, ఇప్పుడు ఎడారిని తలపిస్తుందన్నారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరంలో అనేక ప్రాజెక్టులు, 15 రిజర్వాయర్లు, మూడు బ్యారేజ్‌లు, 21 పంపింగ్ సెట్‌లు ఉన్నాయని అన్నారు. కొండపోచమ్మ సాగర్ వద్ద 618 మీటర్ల ఎత్తుకు నీళ్ల కేసీఆర్ తెచ్చిండన్నారు. ఒక్కో మోటార్ 139 మెగావాట్ల బాహుబలి మోటార్లతో ఎత్తిపోతల ద్వారా నీటి సరఫరా వ్యవస్థ తయారుచేసిండని అన్నారు. 24 గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమతో వ్యవసాయ భూముల ధరలు పెరిగాయని, గత కాంగ్రెస్ హయాంలో రూ మూడు లక్షలు ఉన్న ధర, కేసీఆర్ నిర్ణయాలతో ఎకరానికి దాదాపు రూ.30లక్షలు అయ్యాయన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలలో ఒకటికి రెండింతలు ఇస్తామని అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, మెదక్‌లో ఓ నాయకుడు ఏకంగా 48 గంటలు కరెంటు ఇస్తామని హామీ ఇచ్చిండని అన్నారు. ప్రజలంతా కేసీఆర్ నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నారని, ఎంపీటీసీ, జడ్పీటీసీ, స్థానాల్లో గెలవాలని, రాష్ట్రంలోని 269 జడ్పీటీసీ స్థానాల్లో గెలవబోతున్నామన్నారు. ఈ సమావేశంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు,సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చెలిమెడ లక్ష్మీనర్సింహరావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ,సిరిసిల్ల పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిందం కళ బీఆర్ఎస్ నాయకులు బొల్లి రాంమోహన్, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ పరామర్శించిన కేటీఆర్

సిరిసిల్లలో ఇటివల గుండెపోటుతో మృతిచెందిన రిపోర్టర్ ప్రసాద్ కుటుంబాన్ని మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



పగలంతా ఎరుపెక్కిన మబ్బులు.. సాయంత్రం వేళ గులాబీ వర్ణంలోకి మారి.. రుద్రంగి మండల కేంద్రంలో చూపరులను కనువిందు చేశాయి. - ఆంధ్రజ్యోతి, రుద్రంగి

అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దశరథం

సిరిసిల్ల టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న సెస్ పాలకవర్గంలోని వారిపై ప్రభుత్వం, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమిశెట్టి దశరథం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, డైరెక్టర్లపై అనేక అవినీతి అక్రమాలపై వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ స్పందించకపోవడం శోచనీయం అని అన్నారు. సిరిసిల్ల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే కేటీఆర్ సెస్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్లాక్ బిల్లింగ్‌ను రద్దు చేయిస్తానని నేతన్నల వద్ద రూ.30లక్షలు తీసుకున్నట్లు సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణపై ఆరోపణలు వచ్చాయని, దీనిపై మిగతా డైరెక్టర్లు స్పందించలేదంటే వారు కూడా భాగస్వాములు అయినట్లుగా భావించాల్సి వస్తుందని అన్నారు. సెస్ పాలక వర్గం ముఠాలా తయారై వినియోగదారులను నిలువునా మోసం చేస్తోందని ఆరోపించారు. సెస్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై చర్యల తీసుకోకపోతే విద్యుత్ వినియోగదారులను ఏకం చేసి సెస్ బాగోతం తెలియజేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో నాయకులు గుజ్జె దేవదాస్, ఆకాని సత్తయ్య, మల్లారెడ్డి, దాసరి పొండు, సిరిసిల్ల రమేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి

- గ్రామాల్లో నిత్యం పారిశుధ్య పనులు నిర్వహించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

చందుర్తి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకొని ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పిలుపునిచ్చారు. చందుర్తి మండలంలోని రామారావుపల్లె గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువగా తిరగడం గమనించిన కలెక్టర్ వాటిని నియంత్రించాలని పంచాయతీ సెక్రెటరీ, అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. ననుగుల గ్రామపంచాయతీ పరిధిలో రహదారుల వెంట ఇరువైపులా గడ్డి, పిచ్చిమొక్కలు పెరగడం, వర్షపునీరు నిలిచి ఉండడాన్ని గమనించి వాటిని తొలగించాలని సూచించారు. గ్రామంలో అవసరమైన చోట్ల సీసీరోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని, నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎరువుల కొరత లేకుండా చూడాలి

- జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్‌బేగం



పెద్దూర్ సింగిల్‌విండోలో ఎరువులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

సిరిసిల్ల రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : రైతులకు అవసరమైన ఎరువులతోపాటు మందులను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్‌బేగం కోరారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ సింగిల్ విండో కార్యాలయాన్ని గురువారం అఫ్జల్ బేగం సందర్శించి నిల్వఉన్న యూరియా, ఎరువులు, మందులను పర్యవేక్షించారు. అనంతరం కార్యాలయంలో ఎరువులు, ముందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు, మందులను తెప్పించి అందుబాటులో ఉంచుకుని ఇబ్బందులు లేకుండా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల వ్యవసాయాధికారి సందీప్, సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్‌యాదవ్, సీఈవో చిలుక గౌరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణకు ఇంటింటికి సర్వే..



మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత

సిరిసిల్ల టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడారు. జిల్లాలో ఇంటింటి సర్వేలు నిర్వహిస్తూ రెండువారాలకు మించి దగ్గు తెమడతో బాధపడుతున్న వారిని ఆశలు గుర్తించి స్క్రీనింగ్ పరీక్షలకు పంపించాలన్నారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యానర్స్ లక్షణాలు ఉన్న మహిళలను ఏఎన్ఎంలు గుర్తించి ఆరోగ్య మహిళా క్లినిక్‌లో వైద్య పరీక్షలు చేయించాలన్నారు. అనంతరం జిల్లాలో కేంద్ర ఆరోగ్య పథకాలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రవైద్యాధికారులతో సమీక్షిం చారు. ఈ కార్యక్రమంలో డీఏవో డాక్టర్ సంపత్‌కుమార్, ప్రోగామ్ ఆఫీసర్లు డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ చేసిన పనులతోనే సిట్ నోటీసులు

● కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

కరీంనగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): కేసీఆర్ చేసిన పనులతోనే సిట్ నోటీసులు అందుకోవాల్సి వచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం సిట్ నోటీసులపై ఆయన మాట్లాడారు. తనతోపాటు కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సిబ్బంది ఫోన్లను సైతం ట్యాప్ చేశారన్నారు. భార్యాభర్తలు పడకగదిలో మాట్లాడుకునే మాటలను సైతం ట్యాప్ చేసి ఎంతోమంది జీవితాలను నాశనం చేసిన కుటుంబం కేసీఆర్‌దే అన్నారు. తనకు తెలిసిన సమాచారాన్ని సిట్‌కు అందజేస్తానన్నారు. ఫోన్‌ట్యాపింగ్‌పై వ్యవహారంపై మొట్టమొదట గళం విప్పింది తానే అన్నారు. తనతోపాటు, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, జడ్జిలు, ప్రతిపక్షపార్టీల నాయకులు, సినీతారలతో పాటు, బీఆర్‌ఎస్ నాయకుల ఫోన్లను కూడా కేసీఆర్ ప్రభుత్వం ట్యాప్ చేసిందన్నారు. పదో తరగతి పేపర్ లీక్, 317 జీవో సవరించాలంటూ చేపట్టిన దీక్షను భగ్నం చేసేందుకు ఫోన్ ట్యాపింగ్ ద్వారానే సమాచారం తెలుసుకున్నారన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు గొప్ప నిర్ణయం

● రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



మాట్లాడుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర కేబినేట్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతగా బీసీ సామాజికవర్గ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ధర్మపురి పట్టణంలోని ఎస్‌హెచ్ గార్డెన్స్‌లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రైతుల సంక్షేమంకోసం చేసిన పనులు ఏమిటోచెప్పాలని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్‌కు అడ్రస్‌లేకుండా పోయిందని విమర్శించారు. బీసీలపై ప్రేమ ఉంటే బీసీ నేతను బీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షుడిగా నియమించాలి కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నోకష్టాలను ఎదుర్కొని అధికారంలోకి వచ్చిందని, పార్టీలో వ్యక్తిగత కోపాలు పిరాయింపులకు చోటు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. ఇతరపార్టీలు మనలో ఐక్యతను దెబ్బతీసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని, కార్యకర్తలు అపోహలకు లోనుకాకుండా పార్టీపై నిబద్ధతతో ముందుకు సాగాలని ఆయన పిలుపు నిచ్చారు. ఎమ్మెల్సీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకాంగ్రెస్ వ్యవసహారాల ఇన్‌చార్జి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీని ఎదుర్కొనే సత్తా ఎవరికి లేదని అన్నారు. ఏఐసీసీ అగ్రనాయకులు రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు, నిరుపేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ, అనేక సంక్షేమపథకాలు చేపట్టి సఫలీకృతుడయ్యాడని ఆయన తెలిపారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలు అన్నిరంగాల్లో ముందుకు దూసుక వెళతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, గాలి అనిల్‌కుమార్, అంజన్‌కుమార్, టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, రుద్ర సంతోష్, రహమత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నరసింహుడి సన్నిధిలో ఎమ్మెల్సీల పూజలు



ధర్మపురి నరసింహుడి సన్నిధిలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్ దంపతులు

ధర్మపురి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దంపతులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గురువారం సందర్శించారు. ఆలయంవద్ద వారికి వేర్వేరుగా వేదపండితులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వారందరు స్వామి సన్నిధిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణులు ఆశీర్వదించారు. ఆలయ ధర్మకర్తల మండలిచైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ వారిద్దరికి స్వామి శేషవస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం బహుకరించారు. అంతకుముందు వారు యమధర్మరాజు ఆలయంవద్ద గండ దీపంలో నూనెపోసి భక్తిప్రపత్తులు చాటుకున్నారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు గాలి అనిల్‌కుమార్, టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల రాజేష్ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కోరుట్ల రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగులపేట గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువ సమీపంలోని తోటలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేయగా ఒకరు పరారీ ఉన్నట్టు ఎస్‌ఐ అశోక్‌కుమార్ గురువారం తెలిపారు. జిల్లా సీసీఎస్ పోలీసులతో పాటు స్థానిక పోలీసులు పేకాట ఆడుతున్న వారిని గుర్తించి దాడి చేసినట్టు ఎస్ తెలిపారు. వారివద్ద 3,690రూపాయలు, ఏడు సెల్‌ఫోన్లు, ఆరు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చిరంజీవి తెలిపారు.

జ్వరంతో యువకుడి మృతి

మల్యాల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామన్నపేటకు చెందిన నేరెళ్ల సాయికుమార్(22) అనేయువకుడు తీవ్రజ్వరంతో బాధపడుతూ మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్న సాయికుమార్ జ్వరం బారినపడడంతో చికిత్స కోసం బుధవారం గ్రామానికి వచ్చి స్థానికంగా వైద్యం పొందాడు. జ్వరం తగ్గకపోవడంతో జగిత్యాలలోని ప్రైవేట్‌ఆసుపత్రులకు తీసుకెళ్లగా పరిస్థితి విషమించి అదేరోజు రాత్రి మృతిచెందాడు.

తపాలా కార్యాలయాల్లో ఆధునిక సాంకేతికత



● సేవలు వేగవంతానికి చర్యలు
● కరీంనగర్ డివిజన్‌లో ఈ నెల 22 నుంచి ప్రారంభం

భగత్‌నగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): భారతీయ తపాలా శాఖ సాంకేతికతను అందిపుచ్చుకుంటూ మరో ముందడుగు వేయనున్నది. రాష్ట్ర తపాలా శాఖ సర్కిల్, రీజినల్ కార్యాలయాల ఆదేశాల మేరకు కరీంనగర్ డివిజన్‌లోని అన్ని కార్యాలయాల్లో ఐటి 2.0 సాంకేతికతను అందుబాటులోకి తేనున్నారు. భారతీయ తపాలా శాఖ కొత్త సాంకేతికతను రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే నల్గొండ డివిజన్, హైదరాబాద్ సౌత్ ఈస్ట్ డివిజన్‌లలో జూలై 8వ తేదీన ప్రారంభించారు. మిగతా జిల్లాల్లో ఈ నెల 22వ తేదీ నుంచి ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల్లో ప్రస్తుతమున్న రెండు హెడ్ పోస్టాఫీసులు, 52 సబ్ పోస్ట్ ఆఫీసులు, 389 బ్రాంచి పోస్టాఫీసుల్లో కొత్త అధునాతన సాంకేతికతను అమలు చేయనున్నారు.

డిజిటల్ సదుపాయాలు

తపాలా శాఖ ఆధ్వర్యంలో 2.0 సాంకేతికతతో పార్సిల్, సీఓడీ, వీపీపీ వంటి సేవల బట్వాడా వేగవంతమవుతుంది. దీనితో డిజిటల్ సిగ్నేచర్, ఆధునిక డిజిటల్ సదుపాయాలు వినియోగదారులకు అందుబాటులోకి రానున్నాయి. తపాలా శాఖలో సేవల వేగవంతానికి అధికారులు చర్యలు చేపడుతున్నారు.

ఆధునికీకరణ పనులతో లావాదేవీలకు అంతరాయం

కె శివాజీ, సూపరింటెండెంట్, పోస్టల్, కరీంనగర్



తపాలా శాఖలో కొత్తగా చేపట్టనున్న 2.0 సాంకేతికత, ఆధునికీకరణ పనులతో ఈ నెల 18, 19 తేదీల్లో తయారీ పనులు, 21న పూర్తి స్థాయిలో తపాలా లావాదేవీలు నిలిపి వేయనున్నట్లు తపాలా శాఖ కరీంనగర్ సూపరింటెండెంట్ శివాజీ తెలిపారు. ప్రజలు, వినియోగదారులు తమ తపాలా లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ మార్పు వల్ల తాత్కాలికంగా కొంత అసౌకర్యం కలుగవచ్చని, వాటిని సమర్ధవంతంగా అధిగమించి మెరుగైన సేవలు అందించేందుకు ఇది ఒక పెద్ద ముందడుగు అన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీసీలే బుద్ధి చెబుతారు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

● 42శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో మరోసారి ఘరానా మోసం
● తెలంగాణలో చంద్రబాబునాయుడు కోవర్టు పాలన
● బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు

సిరిసిల్ల జూలై 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో బీసీ సోదరులే రేవంత్‌రెడ్డికి బుద్ధి చెబుతారని బీఆర్‌ఎస్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ జిల్లాకార్యాలయ భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేతి బీరకాయలో నేతి ఎలాగ లేదో కాంగ్రెస్ బీసీడిక్లరేషన్‌లో చిత్తశుద్ధి కూడా గంతే అని అన్నారు. బీసీలను మరోసారి ఘరానా మోసం చేస్తున్నాడన్నారు. గతంలో అసెంబ్లీలో రేవంత్ రెడ్డి స్వయంగా 42శాతం రిజర్వేషన్ విద్య, ఉపాధి, రాజకీయాల్లో రావాలంటే పార్లమెంట్ ఆమోదం కావాలని, రాష్ట్రపతి సంతకం పెట్టాలని మాట్లాడాడన్నారు. రేవంత్‌రెడ్డి కాగితం ఇస్తే.. బీజేపీ గవర్నర్‌కు ఆర్డినెన్స్ ఇస్తేకాదని రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్లో పొందుపరిస్తేనే చట్టబద్ధత వస్తుందన్నారు. గోదావరి, కృష్ణజలాల్లో తెలంగాణ వాటా, హక్కులు తేల్చకుండా కమిటీ వేద్దామని అనగానే తల ఊపడానికి గోదావరి నీళ్ల రేవంత్‌రెడ్డి అబ్బసొత్తు కాదు, తాత జాగిరి కాదని అన్నారు. ఎవరిని అడిగి ఢిల్లీలో కమిటీకి ఒప్పుకొని వచ్చావు.. చంద్రబాబు మీద ప్రేమ ఉంటే నీ ఇల్లు అమ్మి విగ్రహం పెట్టుకోవాలని అన్నారు.

తెలంగాణకు రావల సిన గోదావరి, కృష్ణ జలాల వాటా తేలకుండానే గోదావరి జలాలు చంద్రబాబుకు తర్పణం చేయడంపై తెలంగాణ ప్రజలు ఆక్రోశిస్తున్నారన్నారు. 48గంటలముందు బనకచర్ల అంశంపై వెళ్లబోమని చెప్పినా 24గంటల్లోనే చంద్రబాబు నాయుడును కలవడానికి ఢిల్లీ వెళ్లి ఎవరి అబ్బ సొత్తని, నీ తాత జాగిరి అని గోదావరి జలాలపై తల ఊపి వచ్చావని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల్లో చైతన్యం ఉందని, కేసీఆర్, బీఆర్‌ఎస్ ఉందనే విషయం మర్చిపోవద్దని హెచ్చరించారు. తెలంగాణలో చంద్రబాబు కోవర్టు పాలన నడుస్తోందని అన్నారు. తెలంగాణ ప్రజలు రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్‌పార్టీకి ఉప్పు పాతరవేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. బనకచర్లను తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని దానికి అనుకూలంగా వైఖరిమార్చుకోవాలని లేదంటే తెలంగాణ ఉద్యమంలాగానే మరో ఉద్యమం తప్పదన్నారు.

నోటుకు ఓటు కేసు ఉందని చంద్రబాబు ఫుట్‌బాల్ లాగా ఆడిస్తామంటే వ్యతిరేకిస్తామన్నారు. కేసీఆర్ మీద కోపంతో కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయకుండా మిడ్ మానేరు ప్రాజెక్టును ఎండబెట్టి పంటలకు నీళ్ల ఇవ్వకుండా ఎండబెడుతున్నారన్నారు. సమావేశంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, సెస్‌చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్‌ఎస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చెలిమెడ లక్ష్మీనర్సింహారావు, జడ్పీ మాజీచైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సిరిసిల్ల పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్‌ఎస్ నాయకులు బొల్లి రాంమోహన్, మాజీ జడ్పీ టీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్‌లు, నాయ కులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలు పట్టివేత

తిమ్మాపూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేణికుంటవద్ద గురువారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండుట్రాక్టర్లు, రెండు పికప్‌వాహనాలను పట్టుకున్నట్లు ఎల్‌ఎండీ ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. పట్టుకున్నవాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి వాహనాలకు సంబంధించిన యాజమానులు, డ్రైవర్లు అయిన గీకురు అజయ్, గూడెల్లి అనిల్, అలువల కిషన్, కర్ర రాజు, కనకుంట్ల వినయ్, బోంగోని రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



పోలీసులు పట్టుకున్న వాహనాలు

సాగునీటిని విడుదల చేయాలని రైతుల రాస్తారోకో



పొత్తూరు వంతెనపై రాస్తారోకో చేస్తున్న రైతులు

ఇల్లంతకుంట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : సాగునీటిని విడుదల చేయాలంటూ మండలంలోని పలు గ్రామాల రైతులు రాస్తారోకో చేపట్టారు. మధ్యమానేరు కుడికాలువ ద్వారా సాగునీటిని అందించాలని డిమాండ్ చేస్తూ పొత్తూరు గ్రామసమీపంలోని వంతెనపై గురువారం రైతులు నిరసనకు దిగారు. రైతుల నిరసనకు బీఆర్‌ఎస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు మాట్లాడుతూ సరైన వర్షాలు కురియకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొంతమంది రైతులు ఇప్పటివరకు నాట్లు వేయలేదని, మరికొందరి రైతుల చేన్లు ఎండిపోతున్నాయన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో ఏనాడు ఇలాంటి పరిస్థితి ఏర్పడలేదన్నారు. రైతులు కోరినప్పుడు నీటిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. రైతులు అనేక రోజులుగా సమస్యను వివరిస్తున్నా ఇంతవరకు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ ఇప్పటికైనా స్పందించి కుడికాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే మధ్యమానేరును ముట్టడిస్తామన్నారు. దాదాపు రెండు గంటలపాటు రాస్తారోకో చేపట్టడంతో వంతెనపై పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆందోళనకారులకు నచ్చజెప్పడంతో శాంతించి నిరసన విరమించారు. కార్యక్రమంలో నాయకులు కేవీఎన్‌రెడ్డి, సిద్దం శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, పట్నం శ్రీనివాస్‌లతో పాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నవోదయ పరీక్షకు దరఖాస్తు గడువు 29

చొప్పదండి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు దరఖాస్తు చేసుకునే గడువు ఈనెల29న ముగుస్తుందని ప్రిన్సిపాల్ మంగతాయారు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్13న జాతీయ స్థాయిలో ప్రవేశపరీక్ష జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రవేశ పరీక్షకు అర్హులని ఆమె తెలిపారు.

రూ.7700 పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.7700 పలికింది. గురువారం మార్కెట్ యార్డుకు ముగ్గురు రైతులు 34క్వింటాళ్ల విడి పత్తి విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్‌ట్రేడర్స్ బహిరంగ వేలంపాట ద్వారా గరిష్ఠ ధర రూ.7700, కనిష్ఠ ధర రూ.7200 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

20న ఉమ్మడి జిల్లా సీనియర్ ఫుట్‌బాల్ జట్టు ఎంపికకు పోటీలు

మార్కండేయకాలనీ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సీనియర్ ఫుట్‌బాల్ జట్టు ఎంపికకు అర్హులైన అభ్యర్థులకు ఈనెల 20న గోదావరిఖని యైటింక్లయిన్‌కాలనీలోని ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియంలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్టు ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గణపతి ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలకు క్రీడాకారులు ఆధార్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఫుట్‌బాల్ కిట్‌తో ఉదయం 7గంటలకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు 9550903088, 9908839896 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

యువతిని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

వీణవంక, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొలిపాక రమేష్ అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమిస్తున్నాని పరిచయం చేసుకొని వెంటపడి మోసగించాడు. పెళ్లి చేసుకోవాలని యువతి రమేష్‌ను కోరగా నిరాకరించాడు. దీంతో సదరు యువతి పోలీస్‌లకు ఫిర్యాదు చేసింది. యువతి ఫిర్యాదు మేరకు రమేష్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

వీణవంక, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన మామిడి రాజయ్య భూ తగాదాలో అదే గ్రామానికి చెందిన వావిలాల సత్తయ్యపై పారతో దాడిచేశాడు. దీంతో సత్తయ్యకు బలమైన గాయమైంది. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని ఆసుపత్రికి తరలించారు. సత్తయ్య భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

గుడుంబా తయారీదారుల బైండోవర్

ముత్తారం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామకృష్ణాపూర్, ఖమ్మంపల్లి, జిల్లెల్లపల్లి, మచ్చుపేట, తెనుగుపల్లి గ్రామాలలో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. గతంలో నాటుసారా అమ్ముతూపట్టుబడిన సిద్ధరాజేశ్వరి, నల్లాల నందు, నక్క రమేష్, నలివేల ప్రసాద్‌లను తహసీల్దార్ ఎదుట లక్షరూపాయల వ్యక్తిగత పూచికత్తుతో బైండోవర్ చేశారు.

ప్రభుత్వం మెడలు వంచి రూ.6వేల పింఛన్ సాధిస్తాం

● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



సన్నాహక సదస్సులో మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

సుభాష్‌నగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం మెడలువంచి దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు, గీత, చేనేత, బీడీ కార్మికులకు రూ.4వేల చేయూత పింఛన్ సాధిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. గురువారం కరీంనగర్‌లోని కళాభారతిలో వచ్చేనెల13న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాగర్జన సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు అయ్యిందని, ఇంతవరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులకు రూ. 6వేల పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిందన్నారు. ఇచ్చిన హామీని ఇంతవరకు నెరవేర్చలేదని, దీంతో దివ్యాంగులు, చేయూత పింఛన్‌దారులు నెలకు రెండువేల చొప్పున ఒక్కొక్కరు ఇప్పటి వరకు 40వేల రూపాయలను నష్టపోయారని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఈ అంశాన్ని మేనిఫెస్టోలో పొందుపర్చుకున్నా అక్కడి ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి అమలు చేయించినట్లు చెప్పారు. కండరాల నొప్పితో బాధపడుతున్నవారికి ఏపీలో నెలకు పదివేల రూపాయలు పింఛన్ ఇస్తున్నారన్నారు. దివ్యాంగుల, చేయూత పింఛన్ పెంచకుండా ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీకి మళ్లించిందని ఆరోపించారు. కళ్లు, కాళ్లు లేనివారికంటే భూములుఉన్నవారికే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రభుత్వం ఇచ్చినమాట తప్పిందని, దానిని ప్రతిపక్షం నిలదీయడం లేదని అన్నారు. అందుకే తాను ముందుకువచ్చినట్లు చెప్పారు. తానుపేదరికం నుంచి వచ్చానని, పేదలబతుకులు, బాధలు తనకు తెలుసని అన్నారు. తన పోరాటంతోనే దివ్యాంగులకు నెలకు రూ.1,500పింఛన్, ఆరోగ్యశ్రీపథకం సాధించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న పింఛన్ ఆగస్టునుంచి అమలు చేయాలని, లేని పక్షంలో ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోవాలని అన్నారు.

ఉరి వేసుకొని యువకుడి బలవన్మరణం

కాల్వశ్రీరాంపూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కూనారం గ్రామంలో పులిపాక సంపత్(32) ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అతడిని కాల్వశ్రీరాంపూర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. పులిపాక సంపత్ స్వగ్రామం కమాన్‌పూర్ మండలం రొంపికుంట కాగా, కూనారం గ్రామానికిచెందిన దొడ్ల రాజేశ్వరిని పెళ్లి చేసుకుని ఇక్కడే ఉంటున్నాడు. అతడిమృతిపై పలుఅనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులను వివరణ కోరగా మృతుడి కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని వారు పేర్కొన్నారు.

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్యాయత్నం

● చికిత్స పొందుతూ మృతి

శంకరపట్నం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ అనారోగ్యంతో బాధపడుతూ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నంమండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన వెంగళ పోచమ్మ(42) కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. జీవితంపై విరక్తి చెంది ఈనెల 16న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. మృతురాలు పోచమ్మ భర్త సారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



నరేష్(ఫైల్)

ఎలిగేడు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన ముద్రవేణి నరేష్(34)చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లు ఏఎస్‌ఐ రామచంద్రం తెలిపారు. కొన్నేళ్లుగా మద్యానికి బానిసైన నరేష్ ఈ నెల 15నగ్రామసమీపంలోని కోమటికుంట వద్ద మద్యం మత్తులో గడ్డిమందు తాగాడు. విషయాన్ని భార్యకు ఫోన్ చేసి చెప్పడంతో అతని చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందినట్లు పేర్కొన్నారు. భార్య లావణ్య, కొడుకు రిషిత్ ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుతో మంచి ఆదాయం

● ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ శేఖర్



ఆయిల్‌పామ్ గెలలతో అధికారులు

బోయినపల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రైతులు ఆయిల్‌పామ్ సాగు ద్వారా ఏడాదికి లక్షా యాభై వేల రూపాయల వరకు నికర ఆదాయం పొందవచ్చని ఉద్యానశాఖ డిప్యూటీడైరెక్టర్ టి శేఖర్ తెలిపారు. బోయిని పల్లి మండలం మర్లపేటలో ఆయిల్‌పామ్ తోటలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందన్నారు. ఈ పంటతో మంచి ఆదాయం పొందవచ్చన్నారు. ప్రతి రైతుకు కేవలం రూ.20కే మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎకరాకు రూ.4200వరకు సబ్సిడీ మంజూరవుతుందని వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై కూడా విస్తృతంగా రాయితీలు అందుతున్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీ, చిన్నకారు రైతులకు 90శాతం, ఓసీలకు 80 శాతం సబ్సిడీ లభించనుందని చెప్పారు. జిల్లాలో నీటి వనరులు, నేల తేమ అందుబాటులో ఉన్నాయి. ఆయిల్‌పామ్ పంటకు ఇవి అనుకూలంగా ఉంటాయి. కాబట్టి రైతులు ముందుకువచ్చి ఈ సాగు చేపట్టాలని శేఖర్ రైతులకు పిలుపునిచ్చారు. అనంతరం ఆయిల్ పామ్ గెలల కోతను పరిశీలించిన ఆయన, పంట దిగుబడి, మార్కెట్‌అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్‌సాగు ద్వారా రైతుల ఆర్థిక స్థితిలో విప్లవాత్మక మార్పులు సాధ్యమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి లత మాట్లాడుతూ జిల్లాకు ఈ సంవత్సరం ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం 2000 ఎకరాలు, అయితే ఇప్పటికే పెద్దఎత్తున రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి లోకేష్, గోవర్ధన్, ఏఓ ప్రణీత, ప్రీయూనిక్ కంపెనీ జిల్లా మేనేజర్ ప్రేమ్ సాయి, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ఏఈవో తదితరులు పాల్గొన్నారు.

చింతన

అంతటా ఆయనే!

ఏ సుఖశాంతుల కోసం అన్వేషిస్తున్నామో అవి తమలోనే ఉన్నాయనే విషయం చాలామందికి తరచుగా అర్థం కాదు. శాంతిని పొందాలంటే ప్రత్యేకంగా ఏదో చెయ్యాలనుకుంటారు. అందువల్లనే నా దగ్గరకు వచ్చేవారిలో చాలామంది "మమ్మల్ని ఆశీర్వదించండి" అని అడుగుతూ ఉంటారు. కానీ సమస్త సృష్టిని రచించిన ఆ దివ్యశక్తి హస్తం తమపై ఉందని వారు గుర్తించడం లేదు. నక్షత్రాలను, సూర్య చంద్రులను, ఈ భూమిని సృష్టించినవాడి ఆశీర్వాదం అందరి వెంటా ఉంది. మీలోనికి శ్వాస వస్తూ, పోతున్నంతకాలం ఆయన చెయ్యి మీ తలపై ఉన్నట్టే! కాబట్టి ఏ ఇతర ఆశీర్వాదం మీకు అవసరం లేదు. అన్నీ మీ సమక్షంలోనే ఉన్నాయి. కానీ మీ లోపలి నేత్రాలను తెరిచినప్పుడు మాత్రమే సత్యమేమిటో మీకు గోచరిస్తుంది. ఏదో చేయడం వల్ల శాంతి చేకూరదు. చాలామందికి ఈ విషయంలో ఎన్నో అపోహలు ఉంటాయి. ఏ శాంతి కోసం మీరు అన్వేషిస్తున్నారో... అది బయట ఎక్కడో లేదనీ, మీలోనే ఉందనే విషయాన్ని హృదయంతో మీరు గ్రహించలేనప్పుడు... మీకు అన్నీ ఉన్నప్పటికీ ఏదీ సాధించలేరు.

తప్పు అక్కడే ఉంది...

నేను మీకొక చిన్న కథ చెబుతాను. పూర్వం ఒక వ్యక్తి ఒక కొండమీద చిన్న పూరి గుడిసెలో ఉండేవాడు. పొద్దున్నే పక్షుల కిలకిలరావాలను విని నిద్రలేచి, తన దైనందిన కార్యక్రమాలు నిర్వహించేవాడు. ఒక రోజు అతను లేచేసరికి ఏదీ కనిపించడం లేదు. 'సూర్యుడు ఇంకా ఉదయించడం లేదు' అనుకున్నాడు. అంతా చీకటిగా ఉందని అగ్గిపుల్ల వెలిగించాడు. కానీ ఆ వెలుగు కూడా కనిపించలేదు. బయటకు వెళ్ళాక ఎండ తగిలింది, కానీ సూర్యుడు కనిపించలేదు. 'ఈ రోజు సూర్యుడు ఎందుకో వెలుగు ఇవ్వడం లేదు' అనుకున్నాడు. ఇంతలో ఒక సాధువు అటువైపు వెళ్తూ... ఇతన్ని పలకరించాడు. ఆయనకు తన సమస్యను ఈ వ్యక్తి చెప్పుకున్నాడు. "సూర్యుడి వెలుగు లేకపోవడం కాదు, నీ కళ్ళలో ఏదో లోపం ఉంది" అన్నాడు ఆ సాధువు. అప్పుడు తప్పు ఎక్కడ ఉందో ఆ వ్యక్తికి తెలిసింది. అతనికి కళ్ళు సరిగ్గా కనిపించకపోవడం వల్లనే సూర్యుడి వెలుగు కనిపించలేదు. అంతా చీకటిగా అనిపించింది.



ఆ సంగతి మరువకండి...

మనలో చాలామంది ఏదో ఒక సందర్భంలో భగవంతుడితో "నువ్వంటూ ఉంటే నా ముందుకు రా!" అని సవాలు చేసే ఉంటారు. కానీ కష్టనష్టాలు ఎదురైనప్పుడు మాత్రమే మనం భగవంతుడివైపు చూస్తాం. అంతకుముందు మన దైనందిన కార్యకలాపాలలో లీనమై ఉంటాం. ఈ ప్రపంచంలో భగవంతుడు లేని చోటంటూ ఏదైనా ఉందేమో చెప్పగలరా? ఆయన అంతటా వ్యాపించి ఉన్నాడు. మీరు అంతర్ముఖంగా చూస్తే... అక్కడ మీకు ఆయన కనిపిస్తాడు. ఈ విషయాన్ని అర్థం చేసుకున్నప్పుడు... ఆయన సదా మనతోనే ఉన్నప్పటికీ ఆయనను మనం ఎప్పుడూ చూడలేదని, అందుకే ఈ ప్రాపంచిక జంజాటాలనే భారాన్ని మోస్తున్నామని మనకు బోధపడుతుంది. ఆయనను గుర్తించలేకపోతే... ఉత్త చేతులతో వచ్చిన మనం ఉత్త చేతులతోనే మిగిలిపోతాం. ఈ ప్రపంచంలో 'జీవితం' అనే పువ్వు నుంచి మకరందాన్ని సేకరించే మార్గాన్ని మనం తెలుసుకోవాలి. అది తెలియకపోతే ఇలాగే ఉండిపోయి ఆకలితో అలమటిస్తాం. మీ జీవితంలో ఏది జరిగినప్పటికీ... మీరు ఎంతో సౌభాగ్యశీలులు అనే విషయం మాత్రం ఎన్నటికీ మరువకండి.



ప్రేమ్‌రావత్
9246275220

ఆలయ దర్శనం



యోగఫలాలు అందించే అగస్త్యేశ్వరుడు

త్రికాలవేదిగా ఖ్యాతిగాంచిన అగస్త్య మహర్షి గొప్ప తపస్సంపన్నుడు. ఆయన త్రేతాయుగంలో ప్రతిష్ఠించినవిగా పేరుపొందిన అయిదు ఆలయాలు... పంచ అగస్త్యేశ్వర ఆలయాలుగా ప్రసిద్ధి చెందాయి. అవి పూర్వ తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని తాపేశ్వరం, ఆర్తమూరు, మండపేట, వల్లూరు, చెల్లూరులలో ఉన్నాయి. తాపేశ్వరంలో (ప్రస్తుత కోనసీమ జిల్లా) పశ్చిమాభిముఖంగా ఉన్న శ్రీ ఉమా పార్వతీ సమేత అగస్త్యేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించినవారికి అద్భుతమైన యోగ ఫలితాలు లభిస్తాయని ప్రతీతి. ఈ ఆలయానికి ఉత్తరదిశగా తుల్యభాగ నది ప్రవహిస్తున్నందున... దీన్ని సందర్శిస్తే కాశీలోని విశ్వేశ్వరుని దర్శించిన ఫలాన్ని పొందుతారనేది భక్తుల నమ్మకం.



వాతాపి జీర్ణం...

స్థల పురాణం ప్రకారం... త్రేతా యుగంలో వాతాపి, ఇల్వలుడు అనే ఇద్దరు రాక్షసులు ఉండేవారు. వారు కామరూపులు. వాతాపిని ఇల్వలుడు గొర్రెగా మార్చి, ఆహారం వండి, తమ ఇంట పితృకార్యం పేరుతో బాటసారులకు భోజనాలు పెట్టేవాడు. వారు తిన్న తరువాత... "వాతాపీ బయటకు రా" అని ఇల్వలుడు పిలవగానే... భోజనాలు చేసినవారి ఉదరాలను చీల్చుకుంటూ వాతాపి వచ్చేవాడు. అలా మరణించినవారిని ఇల్వలుడు, వాతాపి రాక్షస రూపాల్లోకి మారి ఆరగించేవారు. ఈ విషయం తెలిసిన అగస్త్యుడు వారి వద్దకు వెళ్ళి, భోజనం చేసిన తరువాత "జీర్ణం, జీర్ణం, వాతాపి జీర్ణం" అన్నాడు. అగస్త్యుడి ఉదరంలో కామరూపంలో ఉన్న వాతాపి పూర్తిగా జీర్ణమైపోయాడు. అందుకనే ఇప్పటికీ ఇళ్ళల్లో పిల్లలకు ఉగ్గు పట్టిన తరువాత పెద్దలు "జీర్ణం, జీర్ణం, వాతాపి జీర్ణం" అంటారు. ఆ తరువాత ఇల్వలుణ్ణి కూడా తన తపశ్శక్తితో అగస్త్యుడు సంహరించాడు. వారిలో బ్రాహ్మణత్వం ఉండడం వల్ల అగస్త్యుడికి బ్రహ్మహత్యా పాతకం చుట్టుకుంది. ఆయన శివుణ్ణి ప్రార్థించి, స్వామి అనుగ్రహంతో ఇక్కడ శ్రీ ఉమా పార్వతీ సమేత అగస్త్యేశ్వర స్వామిని ప్రతిష్ఠించడంతో... ఆయనకు చుట్టుకున్న బ్రహ్మహత్యాపాతకం నశించింది. ఈ ఊరి పేరు పూర్వం 'వాతాపిపురం' కాగా... కాలక్రమేణా తాపేశ్వరంగా మారింది.

ఈ ఆలయ ప్రాంగణంలో శ్రీఅగస్త్యేశ్వర స్వామితో పాటు సంతోషిమాత, శ్రీరాముడు, సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలు కూడా ఉన్నాయి. అగస్త్యేశ్వర స్వామి కళ్యాణాన్ని ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ ఏకాదశి రోజున వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఆలయాన్ని సందర్శిస్తే కాశీలోని విశ్వేశ్వరుని దర్శించిన ఫలాన్ని పొందుతారనేది భక్తుల నమ్మకం.

అత్యంత పురాతనం

ఈ ఆలయ ప్రాంగణంలో శ్రీఅగస్త్యేశ్వర స్వామితో పాటు సంతోషిమాత, శ్రీరాముడు, సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలు కూడా ఉన్నాయి. అగస్త్యేశ్వర స్వామి కళ్యాణాన్ని ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ ఏకాదశి రోజున వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఆలయం అత్యంత పురాతనమైనదని, ఈ ఆవరణలో ఉన్న రెండు నాగమల్లి చెట్లకు సుమారు 200 సంవత్సరాల చరిత్ర ఉందని డెబ్బయ్యేళ్ళ నుంచి ఆలయ అర్చకుడిగా ఉన్న శంకరమంచి సుబ్రహ్మణ్య శర్మ చెప్పారు. ఆలయ ప్రాంగణంలోని ప్రాచీనమైన గిలకబావిలోని నీటినే స్వామి అభిషేకాల కోసం నేటికీ వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. కాగా కొన్నేళ్ళ క్రితం ఈ ఆలయాన్ని స్థానిక సురుచి ఫుడ్స్ యజమాని పోలిశెట్టి మల్లిబాబు సుమారు కోటి రూపాయల ఖర్చుతో పునర్నిర్మించారు. ఇది తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆయన చెబుతున్నారు. కాకినాడ నుంచి రామచంద్రపురం మీదుగా, రాజమండ్రి నుంచి జొన్నాడ, ఆలమూరు, మండపేట మీదుగా తాపేశ్వరం చేరుకోవచ్చు.

• సి.ఎస్.మూర్తి
8328143489

సందేశం


కష్టాల్లో సహనం

"కష్టం వెనుక నిశ్చయంగా సుఖం ఉంటుంది. ఏ ఒక్కరి మీదా వారు భరించేగలిగేదానికన్నా ఎక్కువ భారాన్నీ, బాధ్యతను అల్లాహ్ మోపడు" అని అంతిమ దైవప్రవక్త మహమ్మద్ ఒక సందర్భంలో చెప్పారు. దానికి ఉదాహరణగా పేర్కొనే కథ ఇది. ఒక ఊరిలో ఒక బాలుడు ఉండేవాడు. అతను ఊరి చివర్లో ఉండే పాఠశాలలో చదివేవాడు. అతనికి ప్రకృతి అంటే చాలా ఇష్టం.

ఒక రోజు అతని ఉస్తాద్ (గురువు) పిల్లలకు పాఠం చెబుతూ... "తను సృష్టించిన ప్రతిదానిలో అల్లాహ్ ఒక హిక్మత్ (జ్ఞానం) ఉంచాడు. దాన్ని మనం కచ్చితంగా గమనించాలి" అని బోధించారు. ఈ మాటలు ఆ బాలుడి మనస్సులో బలంగా నాటుకుపోయాయి. ఆ రోజు సాయంత్రం తన ఇంటి దగ్గర ఉన్న తోటలోకి వెళ్ళాడు. అతనికి ఒక పట్టుపురుగు కనిపించింది. ఆ పురుగు తన చుట్టూ ఒక గూడు తయారు చేసుకుంటోంది. ఆ బాలుడికి చాలా ఆశ్చర్యం కలిగింది. 'ఈ పురుగు ఇలా ఎందుకు చేస్తోంది? ఆ తరువాత దాని నుంచి బయటకు రావడానికి ఎందుకు అన్ని కష్టాలు పడుతోంది?' అని ఆలోచించాడు.

కొద్ది రోజులకు ఆ పురుగు పెద్దదయింది. రెక్కలు రావడం కోసం శ్రమ పడుతోంది. ఈ దశను గమనించిన ఆ బాలుడి హృదయం చలించిపోయింది. దానికి సాయం చెయ్యాలనుకున్నాడు. దాని చుట్టూ ఉన్న గూడును (కోకూన్) ఒక చిన్న కత్తెరతో మెల్లగా కత్తిరించాడు. అప్పుడు ఆ పురుగు బయటకు వచ్చింది. కానీ రెక్కలు బలహీనంగా ఉండడంతో ఎగరలేకపోయింది. కొద్దిసేపటికే ప్రాణం కోల్పోయింది. ఆ బాలుడు తీవ్రమైన దుఃఖంలో మునిగిపోయాడు. మర్నాడు బడికి వెళ్ళి... తను చేసిన పనిని గురువుకు చెప్పాడు.

అప్పుడు ఆ గురువు "నాయనా! ఇలాంటి ప్రతి శ్రమలో అల్లాహ్ జ్ఞానాన్ని ఉంచాడు. ఆ పురుగు తన శరీరాన్ని ఒత్తిడి చేసి బయటకు రావడం ద్వారా దాని రెక్కలకు బలం వస్తుంది. నువ్వు చేసిన సాయం నీకు దయగా కనిపించవచ్చు. కానీ అది సాయం కాదు. అల్లాహ్ కొన్ని పరీక్షల ద్వారా మనల్ని బలోపేతం చేస్తాడు. ఆ సమయంలో మనం సహనం చూపిస్తే మనం బలంగా రూపుదిద్దుకుంటాం" అని వివరించారు. 'ప్రతి కష్టం మనకోసం అల్లాహ్ పెట్టే ఒక పరీక్ష, ఒక బహుమానం' అనే 'దివ్య ఖుర్ఆన్' వాక్యాలను చదివి వినిపించారు.



'కష్టాల్లో సహనం చూపించేవారికి అల్లాహ్ మేలు చేస్తాడు' అనే విషయం ఆ బాలుడికి అర్థమయింది. గురువుకు సలామ్ చేసి ఇంటికి బయలుదేరాడు.

• మహమ్మద్ వహీదుద్దీన్

సహజయోగ

భక్తే కాదు, విశ్వాసమూ ప్రధానమే

భగవంతుణ్ణి ప్రసన్నం చేసుకోవాలి. ఇది ప్రతి భక్తుడూ కోరుకొనే విషయమే. కానీ ఇది అంత సులభమైనది కాదు. భగవంతుడి ఆశీస్సులు పొందాలంటే... ఆయనపై అనన్యమైన భక్తి, అపరిమితమైన విశ్వాసం ఉండాలి. అంతేకాదు, తమ కోరిక స్వార్థ ప్రయోజనాలకోసం కాకుండా... ప్రజాహితంగా, సమాజహితంగా ఉండాలనేది కూడా భక్తులు గ్రహించాలి. పరమేశ్వరుడిమీద మన నమ్మకం ఎంత కచ్చితంగా, ఎంత నిజాయితీగా ఉండాలో సహజయోగ ప్రదాత శ్రీమాతాజీ నిర్మలాదేవి ఒక కథలో వివరించారు.

దేవుడికి ప్రీతిపాత్రుడైన ఒక భక్తుడు ఆయనను దర్శించుకోవడానికి బయలుదేరాడు. దారిలో ఒక ముని ఎదురుపడ్డాడు. అతను దేనికోసమో ఎదురుచూస్తున్నట్టు కనిపించాడు. "నేను భగవంతుణ్ణి కలుసుకోవడానికి వెళ్తున్నాను. నీకు ఏదైనా కోరిక ఉంటే చెప్పు. ఆయనకు తెలియజేస్తాను" అన్నాడు ఆ భక్తుడు. "అలాగా... సంతోషం. నాకు తినడానికి ఇప్పటివరకూ ఆహారం రాలేదు. కాస్త తొందరగా ఏర్పాటు చేయమని భగవంతుడికి చెప్పండి" అన్నాడు ఆ ముని. అతను తనను ఎగతాళి చేస్తున్నాడనుకున్న ఆ భక్తుడు తన ప్రయాణాన్ని కొనసాగించాడు. మరికొంత దూరంలో మరో ముని తారసపడ్డాడు. అతను తల్లక్రిందులుగా, ఎంతో క్లిష్టతరమైన తపస్సు చేస్తూ నానా తిప్పలూ పడుతున్నాడు. "నేను భగవంతుడి దగ్గరకు వెళ్తున్నాను. నీ గురించి ఏదైనా చెప్పమంటావా?" అని అడిగాడు భక్తుడు. "ఆయన దర్శనం కోసం నేను ఎంతో కాలంగా తపస్సు చేస్తున్నాను. ఇంకా ఎంతకాలం ఎదురుచూడాలో అడుగు" అన్నాడతను. 'సరే'నంటూ ఆ భక్తుడు తన ప్రయాణాన్ని కొనసాగించాడు. భగవంతుణ్ణి కలుసుకున్నాడు. భగవంతుడు అతణ్ణి కుశల ప్రశ్నలు అడిగాడు. "ఇంకా ఏదైనా అడగాలా?" అన్నాడు. అప్పుడు ఆ భక్తుడు రెండో ముని సందేహాన్ని చెప్పాడు. "కంగారేమీ లేదు. అతను ఇంకా తపస్సు చేయాల్సిందే" అన్నాడు. ఆ తరువాత మొదటి ముని కోరిక గురించి చెప్పాడు. భగవంతుడు వెంటనే తన సేవకులను పిలిచి... ఆ ముని కోరుకున్న ఆహారాన్ని వెంటనే పంపించాలని ఆజ్ఞాపించాడు. "అదేమిటి స్వామీ! అంత కఠోర తపస్సు చేస్తున్న వ్యక్తిని ఇంకా కొంతకాలం వేచి ఉండాలంటున్నారు. తిండికోసం ఆరాటపడుతున్నవాడికి వరం ప్రసాదించారు. ఎందుకని?" అని అడిగాడు భక్తుడు. "సరేగానీ... ఆ మునులతో నేను భగవంతుణ్ణి కలిసే సమయానికి ఆయన సూది బెజ్జం నుంచి ఒంటెను బయటకు తీస్తున్నాడు" అని చెప్పు. అంతే! అప్పుడు నీకే అర్థమవుతుంది" అన్నాడు దేవుడు.



అది హృదయం లోతుల్లోంచీ రావాలి...

ఆయన దగ్గర సెలవు తీసుకున్న భక్తుడు అక్కడినుంచి బయలుదేరాడు. తపస్సు చేసుకుంటున్న ముని దగ్గరకు వచ్చాడు. "నువ్వు ఇంకా తపస్సు చేయాల్సి ఉందని దేవుడు చెప్పాడు. అయితే ఆయనను కలుసుకున్నప్పుడు... సూది బెజ్జంలోనుంచి ఒక ఒంటెను తీస్తూ ఉంటే కళ్ళారా చూసి ఆశ్చర్యపోయాను" అన్నాడు. అప్పుడు ఆ ముని "అది అసాధ్యమైన కార్యం. నువ్వు ఆయన దగ్గరకు వెళ్ళలేదు. కేవలం నన్ను నమ్మించడం కోసం ఇలా చెబుతున్నావు" అని కొట్టి పారేశాడు. ఆ తరువాత... తను మొదట కలుసుకున్న ముని దగ్గరకు భక్తుడు వెళ్ళాడు. అప్పటికే ఆ ముని... తనకు దేవుడు పంపిన ఆహారం తిని ఆనందంలో ఉన్నాడు. "భగవంతుడు సూది నుంచి ఒంటెను బయటకు తీయడం చూసి ఆశ్చర్యం కలిగింది. అలాంటి అద్భుతాన్ని ఎప్పుడూ చూడలేదు" అని చెప్పాడు భక్తుడు. అందుకు ఆ ముని "ఇందులో అద్భుతం కానీ, ఆశ్చర్యపడాల్సినది కానీ ఏముంది? ఆయన సర్వేశ్వరుడు. ఆయనకు సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. ఒంటెను ఏమిటి? సూది బెజ్జంలోంచి విశ్వాలన్నిటినీ తీయగల సమర్థుడు" అని చాలా ధీమాగా చెప్పాడు. భక్తి శ్రద్ధలు మాత్రమే కాదు, భగవంతుడి మీద అచంచలమైన విశ్వాసం తప్పనిసరిగా ఉండాలని చెప్పే అనేక ఉదాహరణలు మన పురాణ గ్రంథాలలో ఉన్నాయి. పైన చెప్పిన కథలో మనం తెలుసుకోవాల్సినది ఏమిటంటే... భగవంతుడి శక్తి మీద భక్తుడికి ప్రగాఢ విశ్వాసం ఉండాలి. ఆ విశ్వాసం హృదయం లోతుల్లోంచీ రావాలి. ఆత్మ ద్వారా వ్యక్తం కావాలి.

అన్నీ సాధ్యమే...

కుండలినీ జాగృతి ద్వారా ఆత్మ సాక్షాత్కారం పొందిన సహజయోగులకు... వారి ఆత్మ విశ్వాసం ద్వారా ఇది సులభసాధ్యం అవుతుంది. అప్పుడు అది అంధ విశ్వాసం కాదు. ఆత్మ వికాసంతో సాధించుకున్న విశ్వాసం. మనలో నిగూఢంగా, నిద్రాణ స్థితిలో ఉన్న దివ్యశక్తి అయిన కుండలినీ శక్తి... ఒక సద్గురువు సమక్షంలో జాగృతి చెందాలి. ఆత్మసాక్షాత్కారాన్ని అనుభూతిపరంగా మనం స్వయంగా గ్రహించాలి. భగవంతుడి ప్రేమను, అనుగ్రహాన్ని తక్కువగా అంచనా వేసుకోలేం కదా! మరి ఆత్మ సాక్షాత్కారాన్ని ఆయన సునాయాసంగా ప్రసాదిస్తాడనే విషయంలో సందేహం ఎందుకు? అంతా ఆయన ఇష్టప్రకారమే జరుగుతుంది. ఆయనను ప్రశ్నించడానికి, అంచనా వేయడానికి మనమెవరం? మనకు ఉండవలసినది ఆయన మీద, ఆయన శక్తి మీద తిరుగులేని విశ్వాసం మాత్రమే. దాని ద్వారా అన్నీ సాధ్యమేనని నమ్మాలి.



డాక్టర్ పి. రాకేష్, 8988982200
'పరమ పూజ్యశ్రీ మాతాజీ నిర్మలాదేవి, సహజయోగ ట్రస్ట్', తెలంగాణ

దైవమార్గం

అత్తాకోడళ్ల కథ

బైబిల్‌లో రూతు కథ ఆసక్తికరంగా ఉంటుంది. అత్తాకోడళ్ళకు సరిపడదనేది లోకంలో స్థిరపడిన సాధారణమైన అభిప్రాయం. అందుకు భిన్నంగా... 'అత్తాకోడళ్ళంటే ఇలా ఉండాలి' అనేలా నయోమి, రూతు దర్శనమిస్తారు. కోడలిలో అత్తకు బాధ్యత కలిగిన కుమార్తె కనిపిస్తే, కోడలికి అత్తలో ప్రేమమయి అయిన తల్లి గొంతు వినిపిస్తుంది.

బెత్లెహేములో నివసించే నయోమి యూదు మతాన్ని అనుసరించే వ్యక్తి. ఆమెకు ఇద్దరు కుమారులు. భర్త మరణంతో, అనంతరం తమ ప్రాంతంలో కరువు ఏర్పడడంతో... బిడ్డలతో పాటు మోయబ్ ప్రాంతానికి బతుకుతెరువు కోసం నయోమి పయనమైంది. అక్కడే తన పిల్లలకు పెళ్ళిళ్ళు చేసింది. ఆమె కోడళ్ళు ఇద్దరూ యూదులు కాదు. అన్యమతస్తులు. కాగా... కొన్నాళ్ళకు నయోమి కుమారులు ఇద్దరూ మరణించారు. వారికి పిల్లలు లేరు. ఈ పరిస్థితుల్లో... తన సొంత ప్రాంతమైన బెత్లెహేముకు తిరిగి వెళ్ళాలని నయోమి నిర్ణయించుకుంది. కోడళ్ళను పిలిచి... "మీరు ఇక్కడే... మీ తల్లితండ్రుల దగ్గర ఉండిపోండి" అని చెప్పింది. ఒక కోడలు సరేనంది. మరో కోడలైన రూతు "నీవే నాకు తల్లివి, తండ్రివి. వయసు ఉడిగిపోయి, కష్టపడలేని సమయంలో నిన్ను ఇలా విడవడం నాకు భావ్యం కాదు. నిన్ను ఒక్కదాన్నీ విడిచిపెట్టి నేను ఎలా సంతోషంగా ఉండగలను? నీతోనే నా పయనం, నా జీవనం. నీ దేవుడే నా దేవుడు" అని చెప్పింది.

అలా అత్తగారితోనే ఉండిపోయిన రూతు... క్రమంగా అత్త కొలిచే దేవుణ్ణి ఇష్టపడింది. నయోమిని తన తల్లిలా ప్రేమించింది. నయోమి కూడా తన కోడలు గురించి, ఆమె భవిష్యత్తు గురించి ఆలోచించడం మొదలుపెట్టింది.

బెత్లెహేముకు తిరిగి వచ్చిన తరువాత... తన దగ్గర బంధువైన బోయజు అనే పెద్ద భూస్వామి పొలంలో పరిగె ఏరుకోవడానికి రూతును నయోమి పంపింది. రూతు అందం,

అత్తాకోడళ్ళకు సరిపడదనేది లోకంలో స్థిరపడిన సాధారణమైన అభిప్రాయం. అందుకు భిన్నంగా... 'అత్తా కోడళ్ళంటే ఇలా ఉండాలి' అనేలా నయోమి, రూతు దర్శనమిస్తారు. కోడలిలో అత్తకు బాధ్యత కలిగిన కుమార్తె కనిపిస్తే, కోడలికి అత్తలో ప్రేమమయి అయిన తల్లి గొంతు వినిపిస్తుంది.



వినయం, అత్తగారికి చేసే సేవలు చూసి మనసు పడిన బోయజు... ఆమెను తన భార్యగా స్వీకరించాడు. వారికి ఒక కుమారుడు. ఆ రూతు... క్రీస్తు వంశానికి పూర్వీకురాలు. ఆ అత్తాకోడళ్ళ మధ్య ప్రగాఢంగా అల్లుకుపోయిన బంధాలు ప్రతి కుటుంబంలో నెలకొనవలసిన విలువైన ఆదర్శంగా ఎప్పటికీ నిలుస్తాయి.

• డాక్టర్ యం. సోహినీ బెర్నార్డ్
9866755024

జెన్ కథ

మూర్ఖ శిఖామణి

జపాన్‌లో ఒక గొప్ప జెన్ గురువు ఉండేవాడు. అతని పేరు ర్యోకాన్. అందరూ 'మూర్ఖ శిఖామణి' అని పిలిచేవారు. ర్యోకాన్ వింత ప్రవర్తనే దానికి కారణం. కానీ అతను సామాన్యమైన గురువు కాదు. ఎందరికో అతీంద్రియానుభవాన్ని కలిగేలా చేసిన మహనీయుడు. ర్యోకాన్ చాలా చిన్న వయసులోనే ఇంటి నుంచి బయటకు వచ్చేశాడు. కొషోజీ ఆలయంలో ఏకాంతంగా గడిపేవాడు.

ఒక రోజు కోకుసెన్ అనే గురువు ఆ ఆలయానికి వచ్చాడు. ఆయనలో ఏదో శక్తి ర్యోకాన్‌ను ఆకర్షించింది. ఆయనకు ఇతను శిష్యుడయ్యాడు. ఆయన వెంట ఎట్సుంజీ మఠానికి వెళ్ళి... అక్కడ ధ్యానంలో గడిపేవాడు. కొన్నేళ్ళకు కోకుసెన్ మరణించాడు. ఆలయంలో పూజారిగా ఉండడం ర్యోకాన్‌కు ఎప్పుడూ ఇష్టం లేదు. కాబట్టి తనకు నచ్చిన విధంగా, నచ్చిన చోట ఉండాలని నిర్ణయించుకొని... తీర్థయాత్రలు చేశాడు. కవితలు రాస్తూ, పిల్లలతో ఆడుతూ, పాడుతూ గడిపేవాడు. జెన్ సన్యాసులు సాధారణంగా మాంసం తినేవారు కాదు. కానీ ఎవరైనా చేపలను వడ్డిస్తే ర్యోకాన్ హాయిగా తినేవాడు. "నేను చేపలను తింటాను. ఈగలకు, దోమలకు నా దేహాన్ని విందు భోజనం కింద ఆనందంగా సమర్పిస్తాను" అంటూ ఉండేవాడు. పండుగల్లో మహిళలు మాత్రమే పాల్గొనే కార్యక్రమాలు కొన్ని ఉండేవి. ర్యోకాన్ స్త్రీ వేషధారణలో వెళ్ళి ఆ కార్యక్రమాల్లో పాల్గొనేవాడు.



అతని కుటీరానికి ఒక రోజు రాత్రి ఒక దొంగ వచ్చాడు. ఏదీ దొరక్క, అతను వెళ్ళి పోతూ ఉంటే... రోకాన్ అతన్ని ఆపాడు. "ఉత్త చేతులతో నా ఇంటి అతిథి వెళ్ళరాదు. ఇదిగో! నా వస్త్రాన్ని తీసుకువెళ్ళు" అంటూ తాను కట్టుకున్న వస్త్రాన్ని అతనికి ఇచ్చేశాడు. దిగంబరంగా కూర్చొని ఆకాశంలో చంద్రుణ్ణి చూస్తూ పరవశించిపోయాడు. ఎప్పుడూ ఏకాంతంగా నడుస్తూ, హృదయం నుంచి పొంగి పొరలే కవితల్ని వర్లిస్తూ హాయిగా గడిపే ర్యోకాన్‌కు శిష్యులంటూ ఎవరూ ఉండేవారు కాదు. కానీ ఎందరో ఆయననుంచి ప్రేరణ పొంది ధ్యానం చేసేవారు. ధ్యానంలో అత్యున్నత శిఖరాలను అందుకొనేవారు. ఆధ్యాత్మిక చింతనలో నిమగ్నమైన ర్యోకాన్ లౌకిక విషయాలను ఎలాంటి క్రమం లేకుండా అనుసరించేవాడు. చెప్పులను తలమీద పెట్టుకొనేవాడు. వస్త్రం లేకుండా వీధుల్లో నడిచేవాడు. తలపైన ఉండవలసిన టోపీని కాలికి తగిలించుకొనేవాడు. తనలోతాను నవ్వుకొనేవాడు. ఇదంతా గమనించిన ప్రజలు అతణ్ణి 'మూర్ఖ శిఖామణి' అంటూ వ్యవహరించేవారు. ఒక గ్రామంలో ర్యోకాన్‌ని దొంగగా భావించిన ప్రజలు అతణ్ణి సజీవంగా పాతి పెట్టారు. ర్యోకాన్‌తో పరిచయం ఉన్న టైషన్ అనే సన్యాసిని ఈ వివరాలను లోకానికి వెల్లడిస్తూ... ఆయనను జ్ఞాన శిఖామణిగా కీర్తించింది.

• రాచమడుగు శ్రీనివాసులు

రాజన్నపేటను సందర్శించిన కేంద్ర బృందం

ఎల్లారెడ్డిపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కేంద్ర బృందం సభ్యులు ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామాన్ని గురువారం సందర్శించారు. పలు ఇళ్లు, అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, గ్రామపంచాయతీ కార్యాలయం, మురుగు కాల్వలు, మరుగుదొడ్లు, రహదారులను పరిశీలించారు. పారిశుధ్య చర్యలను ఎలా నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అందుతున్న విద్య, వసతులపై ఆరాతీశారు. కార్యక్రమంలో బృందం సభ్యులు సురేశ్, అనూష, శిరీష, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీవో రాజు, ఈజీఎస్ ఏపీవో కొమురయ్య తదితరులు ఉన్నారు.

విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

సిరిసిల్ల రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగంలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదలచేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న బోధనేతర సిబ్బందిని నియమించాలని కోరారు. ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాసమస్యలను పరిష్కరించి పేద, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు న్యాయం చేయలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజురావు, నగర కార్యదర్శి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ధనుష్, పూజం కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని నిర్మూలించాలి

ముస్తాబాద్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ గీతాంజలి అన్నారు. మండలంలోని ఆవునూర్, తుర్కపల్లిలో టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గురువారం సుమారు 76 మందికి వైద్యసిబ్బంది క్షయ వ్యాధి స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ మహిపాల్, హెచ్‌వీ కౌన్సిలర్ సురేష్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాష్ నోడల్ అధికారి ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పీ ప్రవళిక, రమ్య, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రోడ్డు పక్కనే చెత్త..



రోడ్డు పక్కన ఉన్న చెత్తాచెదారం

ఎల్లారెడ్డిపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్‌నగర్ కాలనీ సమీపంలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయింది. కంపు వాసన భరించలేకపోతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. దోమలు వృద్ధిచెంది వ్యాధుల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మండల యాదవ సంఘం నూతన కార్యవర్గం

తంగళ్లపల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండల యాదవ సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండి దేవేందర్ యాదవ్, గౌరవ అధ్యక్షుడిగా ఆత్మకూరి చంటి, ఉపాధ్యక్షులుగా మెడకొక్కుల చరణ్, ప్రధానకార్యదర్శిగా మందాటి తిరుపతి, కోశాధికారిగా మేతే మహేష్, కార్యదర్శిగా చెన్నవేని తిరుపతి, సహాయ కార్యదర్శులుగా మేకల రమేశ్, అన్నవేని రాజు, సాంస్కృతిక కార్యదర్శిగా బొల్లవేణి ఎల్లం, ప్రచారకార్యదర్శులుగా జక్కుల కొమురయ్య, సింగరవేణి లచ్చయ్య, ముఖ్య సలహాదారులుగా గోట్ల ఐలయ్య, దొంతుల ఆంజనేయులు, అరకుటి మహేశ్, కొత్తపల్లి శ్రీనివాస్, బీనవేని మల్లేశంను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, ప్రధానకార్యదర్శి మందాటి తిరుపతిలు మాట్లడుతూ ఈనెల 20న నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని యాదవ, కురుమలు పాల్గొనాలని కోరారు.

బియ్యం వితరణ

తంగళ్లపల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండల కేంద్రానికి చెందిన బాషమీయా కుటుంబానికి మండల మాజీ ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి బియ్యం వితరణగా అందించారు. గురువారం కుటుంబాన్ని పరామర్శించి మార్కెట్ కమిటీ చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్ చేతుల మీదుగా నగదు, బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి పర్శరాములు, మహ్మద్ హమీద్, షారుఖ్, అమీనా నజీర్‌లు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

సిరిసిల్ల టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్‌లో ఉన్న 14 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని పోస్టాఫీస్ గ్రామీణ డాక్ సేవకులు అంజనేయులు, యాదగిరి, దేవదాస్, ప్రభాకర్, కార్తిక్, వేణు, నవీన్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని బోనాల, సారంపల్లి, బస్వాపూర్, చీర్లవంచ చీకోడు, గజసింగవరం, సిరిసిల్ల, మరిగడ్డ, వీర్నపల్లి, ముస్తాబాద్, నామాపూర్, కొండపూర్ వేములవాడ, బద్దెనపల్లి ప్రాంతాల్లో పోస్టాఫీస్‌లలో డాక్ సేవక్‌లుగా పనిచేస్తున్నామని తెలిపారు. 2024 జూన్ నుంచి 2025 జూలై వరకు వేతనాలు ఇవ్వలేదని అనేకసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా దాట వేస్తూవస్తున్నారు తప్ప వేతనాలు ఇప్పించడంలో బాధ్యతగా వ్యవహరించడలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని కోరారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

రుద్రంగి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రుద్రంగి మండల కేంద్రంలో 100కేవీ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



రైతులకు చెక్కులను పంపిణీ చేస్తున్న తిరుపతి

ఇల్లంతకుంట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : రైతులు సహకార సంఘంలో తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ప్యాక్స్ చైర్మన్ గౌడుగు తిరుపతి పేర్కొన్నారు. మండలకేంద్రంలోని సహకార సంఘ కార్యాలయ ఆవరణలో గురువారం రైతులకు కరక్షమిత్ర కింద దీర్ఘకాలిక రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 13మంది రైతులకు రూ 86లక్షలు, స్వల్పకాలిక రుణాల కింద రూ 50లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. రైతులు ఏ ఆశయంతో రుణాలు తీసుకుంటున్నారో వాటికే వినియోగించాలన్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించినప్పుడే కొత్తవారికి రుణాలు రావడంతో పాటు సంఘం పురోభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ గజ్జల సత్తయ్య, సీఈవో చిట్టి రవీందర్‌రెడ్డిలతో పాటు రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

సహకార సంఘ సిబ్బందికి సన్మానం

ఇల్లంతకుంట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రంలోని సహకార సంఘ సిబ్బందిని ప్యాక్స్ చైర్మన్ గౌడుగు తిరుపతి సన్మానించారు. సంఘ కార్యాలయ ఆవరణలో గురువారం సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సహకారం వల్లనే సంఘం పురోభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో సీఈవో చిట్టి రవీందర్‌రెడ్డితోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

వేలాడుతున్న తీగలు.. భయాందోళనలో రైతులు

- పంట పొలాల్లో చేతికందే ఎత్తులో విద్యుత్ వైర్లు.. - పట్టించుకోని అధికారులు



ఎల్లారెడ్డిపేట శివారు పొలంలో ప్రమాదకరంగా ఉన్న తీగలు



విద్యుత్ తీగలను చూపుతున్న రైతు చంద్రశేఖర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : పంటపొలాల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. స్తంభాల మధ్య దూరం కారణంగా చేతికందే ఎత్తులో ఎప్పుడేం జరుగుతుందో తెలియక రైతులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. వ్యవసాయ పనులకు అడ్డంగా మారుతున్నాయి. ఆదమరచి పొలం పనులు చేస్తే ప్రమాదాలు వెంటాడుతున్నాయి. వానకాలం పంట సాగు పనులు ముమ్మరంగా కొనసాగుతుండడంతో కిందకు వేలాడుతున్న విద్యుత్‌తీగల వల్ల కర్షకులు బిక్కుబిక్కుమంటున్నారు. సంబంధిత శాఖ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్, పదిర, హరిదాస్‌నగర్, రాగట్లపల్లి, రాచర్లతిమ్మాపూర్, రాచర్లగుండారం, అక్కపల్లి, దుమాల, నారాయణపూర్, సింగారం, బండలింగంపల్లి తదితర గ్రామాల్లోని వ్యవసాయ పొలాల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. ఒక్కో గ్రామంలో సుమారు 250కరెంటు స్తంభాలున్నాయి. పొలాల మధ్యలో నుంచి వేసిన స్తంభాల తీగలకు చేతికందే ఎత్తులోకి చేరుకున్న మరమ్మతు పనులు చేయకపోవడంతో రైతులు వ్యవసాయ పనులు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. తీగలు ఒకదానికొకటి రాపిడి జరిగి అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. పలుమార్లు కరెంటు షాక్‌కు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. స్తంభాలతో పాటు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు సపోర్టుగా వేసిన తీగలకు కరెంటు సరఫరా అవుతుండడం వల్ల మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి.

వ్యవసాయ పనులకు ఇబ్బందులు..

ఆయా గ్రామాల్లోని వ్యవసాయ పొలాల్లో కిందకు వేలాడుతున్న కరెంటు తీగల వల్ల అన్నదాతలు పొలం పనులు చేసుకోవడానికి ఇబ్బందులు తప్పడం లేదు. చేతికందే ఎత్తులో తీగలు ఉండడంతో ట్రాక్టర్లతో పొలాన్ని దున్నేందుకు ఆటంకంగా మారుతున్నాయి. తీగలను కర్రల సహాయంతో పైకి ఉంచి పట్టుకోవాల్సి వస్తోంది. నాటు సమయంలో మహిళలు ఒడ్డుపై నుంచి నడుచుకుంటూ వెళితే తలకు తాకేలా ఉన్నాయి. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని భయం గుప్పిట్లో పనులు చేయాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. పంట కోత సమయంలో పరిస్థితి మరీ దారుణంగా మారుతోందని వాపోతున్నారు. వేలాడుతున్న తీగల వల్ల హార్వేస్టర్లు ఎక్కువ సమయం తీసుకోవడం వల్ల ఆర్థిక భారం పడుతోందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కిందకు వేలాడుతున్న తీగలను సరిచేయడంతో పాటు ప్రమాదాలను నివారించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

సాగు పనులు భయంభయంగా చేస్తున్నాం..

- రావుల చంద్రశేఖర్‌రెడ్డి, రైతు, ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులోని పాపయ్య పటేల్ బంగ్లా సమీపంలో ఎకరం వ్యవసాయ పొలం ఉంది. పొలం మధ్యలో నుంచి కిందకు వేలాడుతున్న కరెంటు తీగల వల్ల సాగు పనులను భయం భయంగా చేయాల్సి వస్తోంది. దుక్కులు దున్నడం, కోత సమయంలో తీగలను కర్రలతో పైకి పట్టుకోవాల్సి వస్తోంది. సార్లు తీగలను సరి చేసి తమ ఇబ్బందులను తీర్చాలే.

వేలాడుతున్న తీగలను గుర్తించి సరిచేస్తాం

- పృథ్వీధర్, ఏఈ సెస్, ఎల్లారెడ్డిపేట



మండలంలోని గ్రామాల్లో పంట పొలాల్లో కిందకు వేలాడుతున్న తీగలను క్షేత్రస్థాయిలో సిబ్బందితో కలిసి గుర్తిస్తాం. విద్యుత్ తీగలవల్ల ఇబ్బందులు తలెత్తితే రైతులు తమ దృష్టికి తీసుకురావాలి. సాగు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో స్తంభాలు, తీగలను సరిచేసే అవకాశం ఉంటే మరమ్మతులు చేపడుతాం. విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటాం.

ముందుగా 'పరిషత్' ఎన్నికలేనా?



జిల్లా పరిషత్‌కు వచ్చిన ఎన్నికల సామగ్రి

(5వ పేజీ తరువాయి)

జడ్పీటీసీలు, 12 ఎంపీపీ, 123 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలపై దృష్టి పెట్టిన ఆశావహులు మళ్లీ పరిషత్ ఎన్నికలపై దృష్టి సారించడంతో పల్లెల్లో సందడి కనిపిస్తోంది.

ఎన్నికల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 జడ్పీటీసీలు, 12 ఎంపీపీ, 123 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. బోయినపల్లి, చందుర్తి, ఇల్లంతకుంట, గంభీరావుపేట, కోనరావుపేట, ముస్తాబాద్, రుద్రంగి, తంగళ్లపల్లి, వీర్నపల్లి, వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్, ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. ఎంపీటీసీ స్థానాల్లో బోయినపల్లి మండలంలో 11 స్థానాలు, చందుర్తిలో 10, ఇల్లంతకుంటలో 14, గంభీరావుపేటలో 13, కోనరావుపేటలో 12, ముస్తాబాద్‌లో 13, రుద్రంగిలో 5, తంగళ్లపల్లిలో 14, వీర్నపల్లిలో 5, వేములవాడ రూరల్‌లో 7, వేములవాడ అర్బన్‌లో 6, ఎల్లారెడ్డిపేటలో 13స్థానాలు ఉన్నాయి. వీటికి సంబంధించిన ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్‌పోలీస్ సిబ్బంది నియామకాలకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలో 709 పోలింగ్ కేంద్రాలు, 3700 మంది పోలింగ్ సిబ్బందిని ఇప్పటికే గుర్తించారు.

పరిషత్ ఓటర్లు 3,53,796 మంది..

జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల లెక్క కూడా తేల్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 3,53,796 ఓటర్ల జాబితాను ఇప్పటికే ఎన్నికల సంఘానికి పంపించారు. ఓటర్లలో 1,71,174 మంది పురుషులు, 1,82,602 మంది మహిళలు ఉన్నారు. 20 మంది జెండర్‌లు ఉన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఓటర్లలో మహిళలే అధికంగా ఉన్నారు. పురుషుల కంటే 11,428మంది ఓటర్లు ఉన్నారు. ఓటర్ల జాబితాను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నారు.

పట్టపగలే టీ కొట్టు నుంచి నగదు అపహరణ

ఎల్లారెడ్డిపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని కొత్త బస్టాండు ప్రాంతంలో టీకొట్టు నుంచి గుర్తుతెలియని వ్యక్తి గురువారం రూ.3వేల నగదును అపహరించుకుపోయాడని బాధితుడు అనిల్ పేర్కొన్నారు. బేకరి ఎదుట టీకొట్టును నిర్వహిస్తున్న క్రమంలో పని నిమిత్తం బేకరిలోకి వెళ్లగా వచ్చేసరికి డబ్బులను ఎత్తుకెళ్లాడని తెలిపారు. సీసీ కెమెరాలను పరిశీలించగా ఓ వ్యక్తి టీకొట్టు వద్ద ఎవరూ లేరని గుర్తించి నగదును తీసుకుని వెళ్లిన దృశ్యాలు కనిపించాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

కారు ఢీకొట్టడంతో గేదె మృతి

కోనరావుపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : కోనరావుపేట మండలం మామిడిపల్లి శివారులో కారు ఢీ కొట్టడం వల్లే పాడి గేదే మృతిచెందిందిం. గ్రామానికి చెందిన జవ్వాజి రాజు పాడి గేదె గ్రామశివారులో రోడ్డుపక్కన మేతమేస్తుండగా కారు అదుపుతప్పి ఢీకొట్టడంతో మృతి చెందినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. గేదె మృతితో లక్ష రూపాయలు నష్టం వాటిలినట్లు బాధిత రైతు తెలిపారు.

చికిత్స పొందుతున్న రైతుకు పరామర్శ

ఎల్లారెడ్డిపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల పురుగుల మందు తాగి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాచర్లబొప్పాపూర్‌కు చెందిన రైతు వరుస దేవనందను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి గురువారం పరామర్శించారు. దేవనందం కొడుకు రాకేశ్ బీజేపీ కార్యకర్తగా కొనసాగుతున్నాడు. దేవనందం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని రాకేశ్ కుటుంబ సభ్యులకు సూచించారు. ఆయన వెంట నాయకులు రామచంద్రారెడ్డి, తిరుపతిరెడ్డి, నరేశ్, రంజిత్‌కుమార్, కిరణ్‌నాయక్, సత్యంరెడ్డి, రవిశంకర్, వినయ్, సుధాకర్, చరణ్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

23న విద్యా సంస్థల బంద్

సిరిసిల్ల టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23న విద్యా సంస్థల బంద్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్‌కుమార్, పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ మాట్లాడారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రించాలని ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీలుగా ఉన్న ఉపాధ్యాయ, నాన్‌టీచింగ్ పోస్టులను తక్షణమే ప్రభుత్వం భర్తీ చేయాలని ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం ప్రవేశపెట్టాలని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలను కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపించడం లేదని ఆరోపించారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలపై ఉన్న ప్రేమ ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యా సంస్థలపై లేదన్నారు. రాష్ట్రంలో అనుమతిలేని కార్పొరేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. డొనేషన్లు, యూనిఫాం, స్టేషనరీలు, విద్యా సంస్థలకు చెందిన పుస్తాకాలు తీసుకోవాలని కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నా విద్యాధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 23న నిర్వహించనున్న విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్, పీడీఎస్ నాయకులు సాయిరాం, వెన్నెల, అంకిత, వైష్ణవి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కేంద్ర మంత్రి పరామర్శ

వేములవాడ రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఏజెంట్ల చేతిలో మోసపోయి ఇటీవల మృతి చెందిన నూకలమర్రి గ్రామానికి చెందిన పెద్దవేని రాజ్‌కుమార్ కుటుంబాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గురువారం రాత్రి ఫోన్లో పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి తల్లి నర్సమ్మ వివరాలను ఎంపీకి తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని బండి సంజయ్ తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డవేన గోపి, నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్‌రావు, బీజేపీ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పర్శరాములు, మాజీ ఎంపీపీ బండ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి

వీర్నపల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని బీఏఎంఎస్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని పీఎంశ్రీ ప్రాథమిక పాఠశాలలో చెలిమి అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్ హజరయ్యారు. స్వీయ అవగాహన, భావోద్వేగాల నిర్వహణ, సామాజిక అవగాహన, బాధ్యతాయుతమైన నిర్ణయాలు, పరిరక్షణ నైపుణ్యాలు వంటి అంశాలపై చర్చించారు. పిల్లల మనోస్థితి ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఎంతగానో ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఉదయలక్ష్మి, ఉపాధ్యాయులు రజిత, లావణ్య, ప్రవీణ, చౌనిక, మనోజ్, గంగశ్రీ, ఏఎన్‌ఎం కీర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం ఎరువులు, విత్తనాలు విక్రయించాలి

చందుర్తి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): నిబంధనల ప్రకారం ఎరువులు, విత్తనాలు విక్రయించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. మండలంలోని మర్రిగడ్డలోని శ్రీ పవనకుమార ఫెర్టిలైజర్ దుకాణం, చందుర్తి మండల కేంద్రంలోని, సనుగుల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల గోదములను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాలు దుకాణాల్లో నిలువలు పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్, స్టాక్‌రిజిస్టర్ పరిశీలించి గోదాంను తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలుంటాయని యజమానులను హెచ్చరించారు. వెంట జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్‌బేగం, మండల వ్యవసాయ అధికారులు అనూష, ఏఈవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చందుర్తిలో ఎరువుల గోదాంను పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ముచ్చర్లలో 'మీ కోసం'

గంభీరావుపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం రాత్రి మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానంగా సైబర్ నేరాలపై ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ రమాకాంత్ పేర్కొన్నారు. తెలియని లింక్‌లు పంపిస్తే ఓపెన్ చేయవద్దని జాగ్రత్తగా ఉండాలన్నారు. మానవ తప్పిదంవల్లే సైబర్ నేరాలు ఎక్కువ జరుగుతున్నాయని, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. సోషల్ మీడియాపై పోలీస్ నిఘా ఉంటుందని, జాగ్రత్త వహించాలన్నారు. సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పర్శరాములు, బాలశ్రీనివాస్, సాయిరాం, కృష్ణ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈవై స్కిల్‌బ్రిడ్స్ ప్రాజెక్టులో భాగంగా ఫైనాన్షియల్ ఎంటర్‌ప్రైజ్ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపులో విద్యార్థులు బ్యాకింగ్ వ్యవస్థ, వ్యాపార రంగం, ఆర్థిక లావాదేవీలు, ఇన్సూరెన్స్ ఏటీఎం సర్వీస్‌ల సేవలు, నగదు రహిత లావాదేవీలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి వైద్యానికి ఆర్థిక సాయం

ఎల్లారెడ్డిపేట, జూలై 17(ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడుతున్న మండల కేంద్రంలోని పవర్ యువజన సంఘం సభ్యుడు శ్రీకాంత్ వైద్యానికి సంఘం సభ్యులు సమకూర్చిన 53వేల రూపాయలను గురువారం అందజేశారు. మెరుగైన వైద్యం కోసం చేతిలో చిల్లిగవ్వ లేని శ్రీకాంత్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న సభ్యులు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ప్రభుత్వం యువకుడు శ్రీకాంత్‌కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రత్యేక ప్రవేశాలకు కౌన్సెలింగ్

ఎల్లారెడ్డిపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే బీసీ గురుకుల డిగ్రీ(పురుషులు) కళాశాలలో ఈనెల 25 వరకు ప్రథమ సంవత్సరంలో ప్రత్యేక ప్రవేశాలకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నామని ప్రిన్సిపాల్ వీరప్రభాకర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ(ఎంపీసీఎస్), బీఎస్సీ(ఎంపీసీ), బీఎస్సీ(బీజడ్‌సీ), బీకాం(కంప్యూటర్స్), బీఏ విభాగాల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నామని పేర్కొన్నారు. ఇంటర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు అన్ని ధృవీకరణ పత్రాలతో కళాశాలలో ఈనెల 25లోపు హాజరుకావాలని ప్రిన్సిపాల్ వీరప్రభాకర్ కోరారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సిరిసిల్ల టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని తెలంగాణ ఉద్య మకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగుల మాల్లారెడ్డి అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాడు తెలంగాణ ఉద్యమకారులు తమ కుటుంబాలను పక్కన బెట్టి పోరాటాలు చేసి పోలీసుల లాఠీదెబ్బలు తిని జైల్లపాలు అయి ఆర్థికంగా చితికి పోయారని వాపోయారు. ఇప్పటికే చాలా మంది తెలంగాణ ఉద్యమకారులు వైద్యం కూడా చేయించుకోలేని పరిస్థితులలో అనారోగ్యాలతో మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులతో పాటు పది సంవత్సరాల కాలంలో అనారోగ్యాలతో మరణించిన ఉద్యమకారుల కుటుంబాలను సైతం ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన అంశాలనే అమలుచేయాలని కోరుతున్నామన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు రూ.25వేల పెన్షన్, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఏమి చేయలేదనే ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీలను చూసి ఆ పార్టీ గెలుపునకు కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని అమలుచేయలేదన్నారు. ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న చలో హైదరాబాద్, చలో గన్‌పార్క్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. సమావేశంలో ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, నాయకులు ఎల్ల పోశెట్టి, కొండ శంకర్, కొక్కుల అంజనేయులు, గుజ్జె దత్తాద్రి, వేముల చెన్నయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్లారెడ్డి

వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట

బోయినపల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో వర్షాలు సమృద్ధిగా కురవాలంటూ గ్రామస్థులు కప్పతల్లి ఆట ఆడారు. పోచమ్మ ఆలయం నుంచి గ్రామంలో దేవాలయాలో కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుల సంఘాల నాయకులు యువకులు పాల్గొన్నారు.

బోరుబావికి నిధుల మంజూరు

బోయినపల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి మండలం కొదురుపాకలో నీటిఎద్దడి తలెత్తడంతో బీజేపీ నాయకుడు కొనుకటి హరీష్ కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకున్నారు. వెంటనే బోరు బావికి కేంద్రమంత్రి నిధులు మంజూరు చేయడంతో గ్రామస్థులు బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బోయినపల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన బోయినపల్లి మండలం కొదురుపాక సమీపాన గల ఫోర్‌లైన్ వంతెన వద్ద గురువారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. వేములవాడ పట్టణంలోని భగత్‌నగర్‌కు చెందిన అంబటి వెంకటేశం(35) ద్విచక్రవాహనంపై నుంచి పడి రోడ్డుపై మృతిచెందాడు.